పెన్షన్ కమ్యూటేషన్‌పై ఉత్తర్వుల పట్ల హర్షం

ప్రజాశక్తి -దేవరపల్లి

కమ్యూటేషన్ ఆఫ్ పెన్షన్ రికవరీని 135 నెలలకు పరిమితం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమని ఎపి స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి సూర్య ప్రకాశరావు పేర్కొన్నారు. దేవరపల్లి విశ్రాంత ఉద్యోగులు భవనంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ప్రకాశరావు మాట్లాడారు. తూర్పు గోదావరి జిల్లా నుండి 90 మంది రాష్ట్రం నుంచి 2000 మంది విశ్రాంత ఉద్యోగులు తమ కమ్యూటేకేషన్ రికవరీని 135 నెలలకు పరిమితం చేయాలని రాష్ట్ర హైకోర్టులో కేసు దాఖలు చేసినట్టు తెలిపారు. హైకోర్టు విశ్రాంత ఉద్యోగుల వాదనలు విన్న తర్వాత రికవరీని 135 నెలలు పూర్తయిన తర్వాత నిలుపుదల చేయాలని మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చిందని తెలిపారు.

పేరుకున్న గ్రంథాలయాల సెస్

- రూ.43 కోట్ల పైనే బకాయిలు
- ఏళ్ల తరబడి పెండింగులో సెస్
- పాఠకులకు తప్పని ఇబ్బందులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న గ్రంథాలయాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. సిబ్బంది కొరతతో పాటు ప్రధానంగా స్థానిక సంస్థల నుంచి సెస్ వసూలు సమస్య తీవ్రంగా వేధిస్తోంది. మొండి బకాయిలు పేరుకుపోయిన కారణంగా సిబ్బందికి తలనొప్పిగా మారింది.

జిల్లా కేంద్రం కాకినాడలో ఒక కేంద్ర గ్రంథాలయంతో పాటు, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లావ్యాప్తంగా 102 శాఖా గ్రంథాలయాలు, 14 గ్రామీణ గ్రంథాలయాలు, 145 పుస్తక నిక్షిప్త కేంద్రాల ద్వారా పాఠకులకు సేవలు అందుతున్నాయి. ప్రస్తుతం వీటిలో సుమారు 14,54,930 పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. వీటిలో వసతి సమస్యలతో కాకినాడలోని శ్రీనగర్ శాఖా గ్రంథాలయం, జగన్నాథపురం బాలల గ్రంథాలయం మూతపడ్డాయి. దీంతో మొత్తం 36 గ్రంథాలయాలకు గాను 34 గ్రంథాలయాలు పని చేస్తున్నాయి. అదనంగా 2 గ్రామ గ్రంథాలయాలు, 53 బుక్ డిపాజిట్ కేంద్రాలు పని చేస్తున్నాయి. ప్రతి రోజూ కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయానికి సుమారు 200 మంది, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లావ్యాప్తంగా మిగతా గ్రంథాలయ శాఖలకు దాదాపు 10 వేల మంది వరకూ పాఠకులు వస్తుంటారని అంచనా. 89,987 మంది డిపాజిట్ చేసిన సభ్యులున్నారు. ఏడాదికి 30 నుంచి 33 లక్షల మంది పాఠకులు గ్రంథాలయాలకు హాజరవుతున్నారు.

గుదిబండగా మారిన బకాయిలు

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో కాకినాడ, రాజమహేంద్రవరం నగర పాలక సంస్థలతో పాటు జిల్లాలోని పురపాలక సంఘాలు, గ్రామ పంచాయితీల నుంచి 2007 నుంచి 2023 వరకు రూ.78,36,20,223 డిమాండ్ ఉండగా ఇప్పటి వరకు రూ.39,70,53,915 వసూలు కాగా రూ.38,65,66,308 వసూలు కావాల్సి ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.9,48,76,463 డిమాండ్‌కు గాను రూ.4,20,52,149 వసూలు కాగా రూ.5,28,24,314 బకాయిలు వసూలు కావాల్సి ఉంది. ఇందులో 2007 నుంచి ఇప్పటి వరకు రాజమహేంద్రవరం, కాకినాడ నగర పాలక సంస్థల నుంచి రూ.25,49,41,526 బకాయి రావాల్సి ఉంది. అన్ని మున్సిపాలిటీల నుంచి రూ.2,38,47,626, పంచాయతీల నుంచి సుమారు రూ.1,60,60,1,470 బకాయిలు రావాలి. ఇలా ఏళ్ల తరబడి బకాయిలు పేరుకుపోవడంతో గ్రంథాలయాల నిర్వహణ కష్టంగా మారిందని గ్రంథాలయ అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కాకినాడ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పాఠకులు

సిబ్బంది కొరతతో ఇబ్బందులు

ఏళ్ల తరబడి ఖాళీ పోస్టులు భర్తీ చేయడం లేదు. దీంతో పలు గ్రంథాలయాల అభివృద్ధి కుంటు పడుతోంది. జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో మంజూరు పోస్టులు 204 వరకూ ఉన్నాయి. వీటిల్లో 62 మంది మాత్రమే శాశ్వత ఉద్యోగులుగా పని చేస్తున్నారు. 142 ఖాళీలున్నాయి. ఔట్ సోర్సింగ్ ద్వారా 37 మంది విధులు నిర్వహిస్తున్నారు. 56 మంది అదనపు సిబ్బందికి గాను ఆరుగురు పని చేస్తుండగా ఇంకా 50 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

కనీస సదుపాయాలు కరువు

పలు గ్రంథాలయాల్లో సదుపాయాల లేమితో పాఠకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనేకచోట్ల మరుగుదొడ్లు, తాగునీటి సమస్య ఉంది. విద్యార్థులు, నిరుద్యోగులు కోరుకున్న విధంగా పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు, ఇంటర్నెట్ సేవలు అందుబాటులో లేవు. పలు భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. కాకినాడలోని జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనం శిథిలావస్థలో ఉండడంతో పాఠకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీని మరమ్మతుల కోసం ఇంజనీరింగ్ విభాగం రూ.1.20 కోట్లు అంచనా వేసినా నిధుల లేమితో సమస్య పరిష్కారం కావడం లేదు. సెస్ బకాయిలు వసూలు కాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో పాత భవనంలోనే గ్రంథాలయ నిర్వహణ జరుగుతోంది. కాకినాడ, రాజమహేంద్రవరం కార్పొరేషన్లు, గ్రామ పంచాయతీల నుంచి పెండింగ్‌లో ఉన్న లైబ్రరీ సెస్ చెల్లింపులను అధికారులు విడుదల చేస్తే అన్ని సమస్యలకూ పరిష్కారం లభిస్తుందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అవుతోంది.

ఉపాధ్యాయ ఎంఎల్‌సిగా గెలిపించాలి

పిడిఎఫ్ అభ్యర్థి గోపిమూర్తి

ప్రజాశక్తి - కాకినాడ, నల్లజర్ల

డిసెంబర్ 5న జరుగనున్న తూర్పు పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటును తనకు వేసి గెలిపించాలని పిడిఎఫ్ అభ్యర్థి బొర్రా గోపిమూర్తి విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక యుటిఎఫ్ హోమ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తనను శాసనమండలికి పంపిస్తే ఉపాధ్యాయ, అధ్యాపక, ఉద్యోగ, కార్మిక, పెన్షనర్ల సమస్యల సాధనకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పాటుపడతానని, ప్రజాసంఘాల ఉద్యమాల వాణిని మండలిలో వినిపిస్తానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చరిత్రలో పిడిఎఫ్ ఎంఎల్‌సిల వారసుడిగా నిజాయితీగా, అభ్యుదయ విలువలకు కట్టుబడి, చిత్తశుద్ధి గా ప్రజాపక్షం వహిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.అన్నారాము, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.రవిచక్రవర్తి, జిల్లా అధ్యక్షులు కెవివి.నగేష్, అసోసియేట్ అధ్యక్షులు బి.నాగమణి, వి.వి.రమణ పాల్గొన్నారు.

కాకినాడ సమావేశంలో మాట్లాడుతున్న గోపి మూర్తి

పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థి బొర్రా గోపి మూర్తి అన్నారు. తూర్పు గోదావరి జిల్లా నల్లజర్ల మండలంలోని దూబచర్ల, నల్లజర్ల, అనంతపల్లి ఉన్నత పాఠశాలలను ఆయన గురువారం సందర్శించారు. షేక్ షావలీ ఆశయ సాధనకు కట్టుబడి పని చేస్తా... ఉపాధ్యాయ సమస్యలపై రాజీ లేని పోరాటం కొనసాగిస్తున్నాను. ఉపాధ్యాయ శిక్షణ తరగతుల ఉప విధానాలను ఉపయోగపడకపోగా వారి ప్రాణాలను హరిస్తున్నాయన్నారు. ఉపాధ్యాయుల ప్రాణాలతో చెలగాటం ఆడే విధానం ఉన్న ఈ శిక్షణ తరగతులను రద్దు చేసి శిక్షణ ఉపాధ్యాయులకు ఆన్‌లైన్‌లో, లేదా పాత విధంగా శిక్షణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.జయకర్, కార్యదర్శి సిహెచ్.ఎస్.ఎస్. మనోహర్ కుమార్, మండల అధ్యక్షుడు ఫక్రుద్దీన్ అలీ అహ్మద్. జిల్లా మాజీ కార్యదర్శి ఐవి.సత్యం తదితరులు పాల్గొన్నారు.

నల్లజర్లలో గోపిమూర్తితో యుటిఎఫ్ నాయకులు

అడ్డతీగల సిడిపిఒ తీరు సమంజసం కాదు

ప్రజాశక్తి-కడియం

అంగన్వాడీ, మినీ వర్కర్ల ప్రమోషన్ల విషయంలో పరిధిని దాటి వ్యవహరిస్తున్న అడ్డతీగల సిడిపిఒ వ్యవహార శైలి సమంజసంగా లేదని ఉన్నతాధికారులు ఆమెపై చర్యలు చేపట్టాలని అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్.మాణిక్యాంబ, వై.బేబీరాణి గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అడ్డతీగల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని తిమ్మాపురం సెంటర్ వర్కర్ మృతి చెందడంతో ఆ పోస్ట్ ఖాళీ అయిందని, అదే పంచాయతీ పరిధిలోని కిష్టవరం సెంటర్ మినీ వర్కర్ 12 సంవత్సరాలు సర్వీస్ కలిగి ఉన్నప్పటికీ వర్కర్‌గా ప్రమోషన్ ఇచ్చే విషయంలో సిడిపిఒ అన్యాయంగా వ్యవహరించారన్నారు. జిఒలను తప్పు పడుతూ మినీ వర్కర్లను అవహేళనగా మాట్లాడటం దారుణం అన్నారు. అనేక పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను, జిఒలను కాలరాస్తూ ఉంటే చూస్తూ ఊరుకోబోమన్నారు. తక్షణం అన్ని అర్హతలున్న మినీ వర్కర్‌కు వర్కర్ గా పదోన్నతి కల్పించాలని, లేకుంటే ఉద్యమిస్తామన్నారు. సిడిపిఒ తన వైఖరిని మార్చుకోవాలన్నారు.

జ్యోతీరావు పూలేకు ఘన నివాళి

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జ్యోతీరావు పూలే వర్ధంతి సందర్భంగా గురువారం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు, డిఆర్‌ఒ సీతారామమూర్తి పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్యోతీరావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి వారి హక్కుల కోసం పోరాటం చేసిన మహనీయులన్నారు. విద్య, సామాజిక సంస్కరణలను, ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి కెఎన్.జ్యోతి, బిసి సంక్షేమ శాఖ అధికారి సత్య రమేష్ పాల్గొన్నారు.

జ్యోతీరావు పూలేకు నివాళులర్పిస్తున్న అధికారులు

విద్యార్థులకు సూచనలిస్తున్న డిఇఒ

చదువే విద్యార్థుల లక్ష్యం కావాలి : డిఇఒ

ప్రజాశక్తి-కడియం

రానున్న నాలుగు నెలల కాలం చదువే లక్ష్యంగా ఉండాలని, పదో తరగతిలో మంచి మార్కులు సాధించి, పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె.వాసుదేవరావు అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మండలం లోని దుళ్ల జెడ్‌పి హైస్కూల్‌ను గురువారం ఆయన తనిఖీ చేశారు. క్లాసులు పర్యవేక్షించి విద్యార్థుల రాత పుస్తకాలు ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించారు. ఉపాధ్యాయులు సి, డి గ్రేడ్ విద్యార్థుల పట్ల ప్రత్యేకశ్రద్ధ వహించాలని, నూరు శాతం ఫలితాలు సాధించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకూ వార్షిక తనిఖీ కొనసాగింది. ఈ సందర్భంగా పాఠశాలను అన్ని విధాల అభివృద్ధి చేస్తున్న హెచ్‌ఎం సంధ్యారాణిని డిఇఒ అభినందించారు.

డిసెంబర్ 1న కాలువలకు నీరు విడుదల

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం రూరల్

రబీ సీజన్లో గోదావరి డెల్టా క్రింద డిసెంబర్ 1వ తేది నుంచి 2025 మార్చి వరకు 8,96,507 ఎకరాల ఆయకట్టుకు సాగు, తాగునీరు అవసరాలకు నీటిని విడుదల చేయనున్నట్టు కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా నీటి పారుదల సలహా మండలి సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. తూర్పు డెల్టాలో 2,64,507 పశ్చిమ డెల్టాలో 4,60,000 సెంట్రల్ డెల్టాలో 1,72,000 ఎకరాల ఆయకట్టుకు సాగు నీటిని విడుదల చెయ్యనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం గోదావరి నదిలో 91.35 టిఎంసిల నీరు అందుబాటులో ఉందన్నారు. తూర్పు గోదావరి జిల్లా రబీ ఆయకట్టుకు సంబంధించి గోదావరి తూర్పు డెల్టా కడియం అనపర్తి, బిక్కవోలు మండలాల సంబంధించి 27,001 ఎకరాల ఆయకట్టుకు, గోదావరి పశ్చిమ డెల్టా కింద కొవ్వూరు, నిడదవోలు, ఉండ్రాజవరం, పెరవలి మండలాలకు సంబంధించి 35,710 ఎకరాల ఆయకట్టుకు, తొర్రిగడ్డ ఎత్తిపోతల పథకం ద్వారా కోరుకొండ సీతానగరం మండలంలో 1650 ఎకరాల ఆయకట్టుకు మొత్తం 64,361 ఎకరాల ఆయకట్టుకు రబీలో సాగునీరు విడుదల చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఎర్ర కాలువ, కొవ్వాడ కాల్వ కింద గోపాలపురం, కొవ్వూరు, తాళ్లపూడి మండలాల్లోని ఆయకట్టు వరదలు, భారీ వర్షాల కారణంగా ఏటా అనేక వేల ఎకరాల ఆయకట్టు ముంపునకు గురవుతున్నాయని, కాల్వలను ఆధునీకరణ పనులు చేపట్టి, గుండ్లను పూడ్చివేసి ఏటిగట్ల పటిష్టవంతం చెయ్యాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎర్ర కాలువ, కొవ్వాడ, చింతలపూడి, తొర్రిగడ్డ, సీతానగరం, ప్రాజెక్టుల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఆయా ప్రాజెక్ట్ పరిధిలో సీజన్ వారీగా సాగు విస్తీర్ణం, ఆయకట్టు సాగు అంశాలకు సంబంధించిన అంశాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. పురుషోత్తపట్నం, చింతలపూడి, పట్టిసీమ వెంకట నగర్ ఎత్తిపోతల పథకం పనితీరుపై ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులతో ఇరిగేషన్ పనులు పురోగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు, డిఆర్‌ఒ టి.సీతారామమూర్తి, జిల్లా నీటిపారుదల అధికారి జి.శ్రీనివాసరావు, ఆర్‌డిఒలు ఆర్.కృష్ణ నాయక్, రాణి సుస్మిత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎస్.మాధవరావు, ఎల్‌ఎంసి లెఫ్ట్ కెనాల్ ఎస్‌ఇ ఏసు బాబు, ఏలూరు ఎస్ఇ దేవ ప్రకాష్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ బి.వెంకటగిరి, వ్యవసాయ శాఖ ఎడిలు, పి.చంద్ర శేఖర్, డివి.కృష్ణ, డి.శ్రీనివాస రెడ్డి, బికె.మల్లికార్జున రావు, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

నేడు పీజీ ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్స్

ప్రజాశక్తి-రాజానగరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఎంఎ, ఎం.కామ్ ఎంపిఇడి, ఎంఎస్‌సి కోర్సుల్లోని భర్తీ చేయని సీట్లకు 29వ తేదీ స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య వై.శ్రీనివాసరావు తెలిపారు. ఎపిపిజి సెట్ రాయకపోయినా, రాసి అర్హత సాధించకపోయినా స్పాట్ అడ్మిషన్‌లో పీజీ కోర్సులో ప్రవేశం పొందవచ్చునని అన్నారు. డిగ్రీలో ఉత్తీర్ణత శాతం ఒసి, బిసి, 50 శాతం, ఎస్‌సి, ఎస్‌టి 45 శాతం సాధించిన వారు పీజీ ప్రవేశాలకు అర్హులన్నారు. ఈ స్పాట్ అడ్మిషన్స్‌లో ప్రవేశం పొందిన విద్యార్థులకు ఎటువంటి ఫీజు రాయితీలూ ఉండవన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం ప్రాంగణాల్లో సంబంధిత సీట్ల భర్తీకి ఆయా క్యాంపస్‌లలోనే కౌన్సెలింగ్ జరుగుతుదన్నారు. అభ్యర్థులు ఉదయం 9:00 గంటల నుంచి 11 గంటల్లోపు సంబంధిత యూనివర్సిటీ కాలేజ్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. కౌన్సిలింగ్ ప్రక్రియను డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ఆచార్య డి.జ్యోతిర్మయి పర్యవేక్షిస్తారన్నారు. సీట్లు, ఫీజుల వివరాలను యూనివర్సిటీ వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చునని తెలిపారు.

పిహెచ్‌సిల్లో మెరుగైన వైద్య సేవలందించాలి

ప్రజాశక్తి - కోరుకొండ

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకి మెరుగైన వైద్య సేవలు అందేలా క్షేత్ర స్థాయి సిబ్బంది పని తీరు ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి స్పష్టం చేశారు. గురువారం మండలంలోని దోసకాయ లపల్లి పిహెచ్‌సిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సేవల కోసం ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలక్టర్ మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిహెచ్‌సిలో ఎంతమంది ఎఎన్‌ఎంలు ఏయే గ్రామాల్లో ఉన్నారో, ఆయా గ్రామాల్లో ఎంత మంది గర్భిణులు, బాలింతలు ఉన్నారు, తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలక్టర్ పి.ప్రశాంతి మాట్లడుతూ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన చికిత్స అందించడంతో పాటు, ఆధునిక పరికరాలు కూడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో గర్భిణులకు నార్మల్ డెలివరీ అయ్యేందుకు కావలసిన సూచనలను, సలహాలను ఇవ్వడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చూడాలని వైద్యులను ఆదేశించారు. కొంతమంది సిబ్బంది ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స కోసం సిఫార్సు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇటువంటి విషయాల్లో ఉద్యోగుల పనితీరు, పర్యవేక్షణా బాధ్యత వైద్యులదేనన్నారు. ప్రతి ఒక్క డెలివరీ కేసును మొదటి నుండి పర్యవేక్షణ చేయడం ద్వారా వారి ఆరోగ్య స్థితిగతులను అధ్యయనం చేసే అవకాశం ఉందని, ఆమేరకు వైద్య సేవలు అందించే బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ వి.కోటేశ్వరరావు ఆసుపత్రిలో అందచేస్తున్న సేవలను కలక్టర్‌కు వివరించారు.

పిహెచ్‌సిలో విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

పాఠశాలల ఆయాల వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రభుత్వ పాఠశాలలో, పనిచేస్తున్న శానిటేషన్ (ఆయా) వర్కర్లకు 4 నెలలు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ప్రభుత్వ పాఠశాలల శానిటేషన్ (ఆయా) కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో గురువారం డిఇఒకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బి.పవన్ మాట్లాడుతూ సమాజంలో అట్టడుగున ఉన్న పేదవర్గాల వారు ప్రభుత్వ పాఠశాలలో అనేక దశాబ్దాలుగా శానిటేషన్ కార్మికులుగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారు. వీరికి దాదాపుగా 4 నెలల నుండి వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. సెప్టెంబర్ 2న ప్రభుత్వం జిఒ నెం.413 ఇచ్చి ఏప్రిల్, మే నెలలకు సగం వేతనాలు రూ.3 వేలు, జూన్ నెలకు పూర్తివేతనం రూ.6 వేలు చెల్లించినట్టు తెలిపారు. నేటికీ జులై, ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ 4 నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. 300 మంది విద్యార్థులకు ఒక ఆయా ఉండటం వల్ల ఆయాలపైన విపరీతమైన పనిభారం పెరిగిందన్నారు. 50 మంది విద్యార్థులకు ఒక ఆయాను నియమించాలని కోరారు. శానిటేషన్ కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. పాఠశాలలను, కళాశాలలను పరిశుభ్రంగా ఉంచే శానిటేషన్ (ఆయా) వర్కర్లు అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారని, చాలీ చాలని వేతనాలతో, నెలల తరబడి వేతనాలు పెండింగ్‌లో ఉండటం వల్ల కుటుంబాలను పోషించలేక చాలా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, వేతనాలు పెంచాలని, ప్రతినెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, శానిటేషన్ పరికరాలు ప్రభుత్వమే సరఫరా చేయాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయాలు సరోజిని, దేవి, స్వాతి, హేమలత, మరిడమ్మ, రత్నం, దుర్గ, ఇంద్రజిత్ తదితరులు పాల్గున్నారు.

ఆందోళన చేస్తున్న పాఠశాలల ఆయాలు

కార్టూ'నిజం'



నేడు పలు గ్రామాలకు విద్యుత్ నిలుపుదల

పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-గోపాలపురం

పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని టొబాకో బోర్డ్ ప్రొడక్షన్ మేనేజర్ డాక్టర్ ఎం.కృష్ణశ్రీ అన్నారు. గురువారం ఎన్‌ఎల్‌ఎస్ పరిధిలోని దేవరపల్లి, గోపాలపురం, కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం పరిధిలోని ఆక్షన్ సూపరింటెండెంట్‌లు, క్షేత్రస్థాయి సిబ్బంది, రైతులతో రీజనల్ మేనేజర్ జిఎల్‌కె.ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆక్షన్ సూపరింటెండెంట్ కె.రామాంజనేయులుతో కలిసి కృష్ణశ్రీ మాట్లాడారు. 2024-25 పంట సాగు, లైసెన్స్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వివరించారు. పొగాకు పంటలు పండించేందుకు, అమ్మకాలు జరిపేందుకు తప్పనిసరిగా ఏటా పొగాకు బేరన్ గల రైతు లైసెన్సును రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుందన్నారు. ఇది రైతులకు భారంగా ఉండడంతో రైతులు లైసెన్స్‌ను ప్రతి ఏటా కాక మూడేళ్లకు ఒకసారి రిజిస్ట్రేషన్ చేయాలని ఎన్‌ఎల్‌ఎస్ పరిధిలోని రైతులు అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లారు. దీంతో బోర్డు అధికారులు మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రియల్ ప్రభుత్వం దృష్టికితీసుకెళ్లారు. రైతుల అభ్యర్థన మేరకు బేరన్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ మూడు సంవత్సరాలకు ఒకసారి చేసేందుకు రైతుల యొక్క అభిప్రాయాలు సేకరించి డిసెంబర్ 7 లోపు నివేదికను సమర్పించాలని ప్రభుత్వం నుండి ఆదేశాలు రావడంతో ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. మూడేళ్లకు ఒకసారి రిజిస్ట్రేషన్‌పై గోపాలపురం, దేవరపల్లి, కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం 1, 2 ఐదు వేలం కేంద్రాల రైతుల అభిప్రాయాలను సేకరించారు. లైసెన్స్ రిజిస్ట్రేషన్ మూడు సంవత్సరాలకు ఒకసారి చేసేందుకు రైతులు ఏకగ్రీవంగా అంగీకరించినట్లు తెలిపారు. 2024-25 సీజన్‌కు సంబంధించి బోర్డు అధికారులు సూచించిన మేరకు పొగాకు పంట సాగు చేయాలన్నారు. పరిమితి నుంచి అదనంగా పండించిన పంటకు పెనాల్టీ విధిస్తామని తెలిపారు. పక్క రాష్ట్రంలో పొగాకు కొనుగోలులో లోగ్రేడ్‌కు అధిక ధర లభించడం లేదని, లోగ్రేడ్ కొనేందుకు కంపెనీలో ఆసక్తి చూపడం లేదని తెలిపారు. పొగాకు పంటలో నియంత్రణ పాటించి పరిమితిలోపు నాణ్యమైన పొగాకు ఉత్పత్తి చేసి గిట్టుబాటు ధర పొందాలని ఆమె సూచించారు. ఈ నివేదికను మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రియల్ ప్రభుత్వానికి అందిస్తామని వారు తెలిపారు. అనంతరం ఆ రైతులు పలు సమస్యలను ఆమె దృష్టికి వెళ్లారు. ఆ సమస్యలను విన్న అనంతరం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఆక్షన్ సూపరింటెండెంట్ అమూల్ తదితరులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న ఎం.కృష్ణశ్రీ

ఫుట్‌బాల్ పోటీల్లో లావణ్య ప్రతిభ

ప్రజాశక్తి-చాగల్లు

పల్నాడు జిల్లా వినుకొండలో ఇటీవల అండర్-17 బాలికల ఫుట్ బాల్ పోటీల్లో చాగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి జి.బేబీ లావణ్య ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్టు పీడీ జె.విజయలక్ష్మి తెలిపారు. జెడ్‌పి హెచ్‌ఎస్ చాగల్లు హైస్కూల్లో గ్రౌండ్ వాడడానికి సరిగ్గా లేనప్పటికీ ఉన్న చిన్న స్థలంలోనే ప్రతిరోజూ కఠోర సాధన చేస్తూ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందని పీడీ తెలిపారు. ఇప్పటికే ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీలకు 27 మంది ఎంపిక కాగా ఆరుగురికి రాష్ట్ర స్థాయి పోటీలలో పతకాలు వచ్చాయని తెలిపారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని తెలిపారు. బేబీ లావణ్యను ఇన్‌ఛార్జి హెచ్‌ఎం మోహన్ కృష్ణ, ఆర్‌వి.ప్రసాద్, సిఎంసి చైర్మన్ గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

తాడిపర్రులో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-ఉండ్రాజవరం

విద్యుత్ లైన్ల మరమ్మత్తుల నిమిత్తం శుక్రవారం ఉదయం 8:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకూ తాడిపర్రులో విద్యుత్ సరఫరా తాత్కాలికంగా నిలుపుదల చేయనున్నట్లు ఎపిఇపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎం.నారాయణ అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

నేరాలు ఘోరాలు

8 మంది మద్యం, సారా విక్రేతల బైండోవర్

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలో అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న 8 మందిని బైండోవర్ చేసినట్లు దేవరపల్లి ఎక్సైజ్ సిఐ బి.శ్రీనివాసరావు తెలిపారు. బెల్ట్ షాపుల ద్వారా మద్యం, సారా అమ్మకాలు నిర్వహిస్తున్న 8 మందిపై కేసు నమోదు చేసి తహశీల్దారు కె.అజయ్ బాబు ముందు బైండోవర్ చేసినట్టు సిఐ తెలిపారు. ఎక్సైజ్ ఎస్ఐ ఎ.శ్రీనివాస్ పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఆరు తాటాకిళ్లు దగ్ధం

ప్రజాశక్తి - అయినవిల్లి

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించడంతో ఆరు తాటాకిళు దగ్ధమయ్యాయి. ఈ సంఘటనలో ఆరు కుటుంబాలు వారు నిరాశ్రయులయ్యారు. ఈ ఘటన మండలంలోని చింతనలంక గ్రామం జంబాలవపేటలో గురువారం చోటుచేసుకుంది. బాధితులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కొన్ని రోజులగా చింతనలంక గ్రామంలోని జంభావపేటలో తాటకిళ్లకు అనుకోని ఉన్న విద్యుత్ స్తంభం పక్క ఒరిగిందని తెలిపారు. దీనిపై ఎన్నిసార్లు విద్యుత్ అధికారులకు తెలిపిన పట్టించుకోలేదని దీని వల్లే షార్ట్ సర్క్యూటై తాటాకిళ్లకు మంటలు వ్యాపించాయన్నారు. అయితే అగ్నిమాపక సిబ్బంది మంటల ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ఈదురు గాలులతో మంటలు అధికంగా వ్యాపించాయని సుమారు రూ.25 లక్షలు ఆస్తి నష్టం వాటిల్లిందన్నారు. అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని తహశీల్దార్ నాగలక్ష్మమ్మ పరిశీలించి బాధిత కుటుంబాలతో మాట్లాడారు .

3,400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం, రౌతులపూడి

పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బొర్రంపాలెం గ్రామంలో గురువారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ అర్జున్‌రావు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ ప్రసాదరావు, సిబ్బంది పాల్గొన్నారు.

రౌతులపూడి మండలంలోని ఎస్.పైడిపాలలో సారాబటీలపై తుని ఎక్సైజ్ ఎస్ఐ శాస్త్రి, సిబ్బంది గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 2800 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు వారు తెలిపారు. సారా తయారు చేసినా విక్రయించినా చర్యలు తప్పవన్నారు.

ప్రతి ఒక్కరూ సెన్సస్ రిజిస్టర్ కలిగి ఉండాలి

ప్రజాశక్తి-జగ్గంపేట

ప్రతీ ఒక్కరూ సెన్సస్ రిజిస్టర్ కలిగి ఉండాలని డిఇఒ పి.రమేష్ అన్నారు. గురువారం స్థానిక కాపు కళ్యాణ మండపం వద్ద ఎస్‌జిజిఎస్ ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సెన్సస్ రిజిస్టర్ తప్పనిసరిగా కలిగి ఉండాలని, పూర్తి సమాచారంతో అపార్ కి అనుకూలంగా రికార్డ్స్ కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు పుట్టిన తేదీ, సర్టిఫికేట్ తదితర సమాచారంతో పూర్తిగా కలిగుండాలన్నారు. వచ్చే విద్యా సంస్థల పాఠశాల సంఖ్య పెరగాలి అన్నారు. ముఖ్యంగా 5వ తరగతి విద్యార్థులకు చదవడం రాయడం రావాలని, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివైఇఒ ప్రభాకర్ శర్మ, స్థానిక ఎంఇఒ స్వామి, గండేపల్లి ఎంఇఒ నాయక్, యుటిఎఫ్ నాయకులు పివివి.సత్యనారాయణ పాల్గొన్నారు.

నేటి నుంచి పరిశ్రమలపై సర్వే

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలో ఉన్న పరిశ్రమలపై ఈనెల 29వ తేదీ నుంచి సర్వే నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి తెలిపారు. గురువారం స్థానిక మెప్మా కార్యాలయంలో పట్టణ పరిధిలోని సచివాలయాల కార్యదర్శులు, సిబ్బందికి సర్వేపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన అన్ని అంశాలపై ఈ సర్వే నిర్వహించాలన్నారు. ఈ సర్వేకు సంబంధించిన విధి విధానాలను ఆమె వివరించారు. ఇప్పటికే పట్టణ పరిధిలో ఉన్న పరిశ్రమలు, నిర్మాణంలో ఉన్న పరిశ్రమలు, వాటికి అవసరమైన సాంకేతికత, ఆర్థిక, ముడిసరుకు, తయారైన సరుకుల అమ్మకాల వంటి అవసరాల అంశాలను క్షుణ్ణంగా తెలుసుకుని నమోదు చేయాలన్నారు. అలాగే కొత్తగా పరిశ్రమల రంగంలోకి అడుగుపెట్టాలనుకుంటున్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను గుర్తించి వారి వివరాలు, వారు పెట్టబోయే పరిశ్రమల కు అవసరమైన మానవ, సాంకేతిక, ఆర్థిక, ముడి సరుకు, ఇతర వనరులు తదితర అంశాల సమాచారమంతా సర్వే రిపోర్టులో నమోదు చేయాలన్నారు.

వినతిపత్రం ఇస్తున్న వాలంటీర్లు

విధుల్లోకి తీసుకోవాలని వాలంటీర్ల వినతి

ప్రజాశక్తి-తాళ్లపూడి

ఐదేళ్లుగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా పని చేస్తూ ప్రజలకు సేవలు అందించిన తమను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని మండల గ్రామ వార్డు వాలంటీర్లు గురువారం ఎంపిడిఒ కార్యాలయ సూపరిటెండెంట్ నిర్మలాకుమారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తమను విధుల్లోకి తీసుకోవాలని, రూ.10 వేతనం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ నుండి తమకు రావలసిన ఐదు నెలల గౌరవ వేతనాన్ని కూడా వెంటనే విడుదల చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెండు లక్షల 60 వేల మంది వాలంటీర్ల కుటుంబాల ఆర్థిక ఇబ్బందులు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప, భవాని, పద్మ, కృష్ణకుమారి, అనూష, స్వర్ణకుమారి, జయ దుర్గ తదితర వాలంటీర్లు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో పాల్గొన్న వైద్యులు, అధ్యాపక సిబ్బంది

మధుమేహ వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

జంతుశాస్త్ర విభాగం, యూత్ రెడ్ క్రాస్ సమన్వయంతో గురువారం మధుమేహ వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కె మాట్లాడుతూ శరీరంలో మార్పులను గమనిస్తూ తొలిసారిగా డయాబెటిస్ పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. డాక్టర్ ఎం.శేఖర్ రెడ్డి మాట్లాడుతూ డయాబెటిస్ ఎందుకు వస్తుంది, వస్తే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, అనే అంశాలపై కూలంకుషంగా చర్చించారు. జంతుశాస్త్ర విభాగాధిపతి కె.బాబు ప్రాచీన సంబంధిత ఆహార విషయాలపై శ్రద్ధ కలిగి ఉండాలని సూచించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేతర కుటుంబాలకు మధుమేహ, సిబిసి, లిపిడ్ ప్రొఫైల్, థైరాయిడ్ వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. డాక్టర్ జె సురేష్, యూత్ రెడ్ క్రాస్ కో ఆర్డినేటర్ జి.రవితేజ, ఎం.విజయశాంతి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-గోపాలవరం

ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు గోపాలపురం ఇన్‌ఛార్జి తహశీల్దార్ కె.అజయ్‌బాబు తెలిపారు. ఎన్నికలు డిసెంబర్ 5వ తేదీన నిర్వహిస్తున్నట్టు తెలిపారు. గోపాలపురం నియోజకవర్గంలోని గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల మండలాలకు సబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. నాలుగో తేదీన ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ బాక్సులను, ఎన్నికల సిబ్బందిని రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజీ డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి ఆయా ఎన్నికల కేంద్రాలకు తరలించినున్నట్లు తెలిపారు.

కంకర వేసి వదిలేసిన రోడ్డు

మొక్కుబడిగా గోతుల పూడ్చివేత

ప్రజాశక్తి - యానాం

యానాం పట్టణంలో గ్యాస్ పైపులైన్ కు సంబంధించి పలు చోట్ల ఇటీవల తవ్విన గోతులను మొక్కుబడిగా పూడ్చారు. బస్ కాంప్లెక్స్‌కు వెళ్లే రోడ్డులో గొలగాబత్తుల వారివీధి మలుపు వద్ద పైపులైన్ కోసం పెద్ద గుంత తవ్వారు. అయితే ఆ గుంతను తూతూమంత్రంగా పూడ్చి చేతులు దులుపుకున్నారని స్థానికులు విమర్శస్తున్నారు. రోడ్డుపైన కంకరరాళ్లు వేసి వదిలేశారని, దీనివల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అలాగే స్థానిక ద్రాక్షారామ రోడ్డులో గుంతను ఇదేరీతిలో పూడ్చడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

చలి తీవ్రత నేపథ్యంలో జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున దగ్గు, వంటి శ్వాసకోశ సంబంధిత సమస్యలు పెరిగే అవకాశం ఉంటుందని, ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితులు దష్ట్యా వైద్యులు సూచనలు తప్పక పాటించాలని గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. పిహెచ్‌సిల సిబ్బంది, వైద్యులను ఆరోగ్య రుగ్మతలను నయం చేయడంలో సమర్థులుగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. రోగులను గుర్తించి దగ్గు, చలి, శ్వాసకోశ సంబంధిత వంటి లక్షణాలున్న వారిని ప్రారంభ దశలోనే గుర్తించే విధంగా నైపుణ్యతతో కూడిన శిక్షణ అందించినట్టు తెలిపారు. ప్రజలకు సత్వర చికిత్స అందజేయడంలో మెరుగైన వైద్య సేవలను సమయానికి అందించేందుకు అవసరమైన మందులు, వైద్య సామాగ్రి అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. ఇటువంటి సందర్భాల్లో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం, ఇంటి వద్ద జాగ్రత్తలు తీసుకోవడంపై మార్గదర్శకత్వం ఇచ్చేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. చలి తగ్గించుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవడం, పొల్యూషన్ అధికంగా ఉన్న ప్రాంతాలను తగ్గించుకోవడం, రోగ లక్షణాలు కనిపించినప్పుడు వైద్య ఆరోగ్య సిబ్బందిని సంప్రదించడం వల్ల ఆరోగ్య పరిస్థితులు సాధారణ పరిస్థితికి వస్తాయన్నారు. జిల్లాలో ప్రాథమిక వైద్య సౌకర్యాలు, మెరుగైన శిక్షణ పొందిన ఆరోగ్య సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

పిపిసి కేంద్రాన్ని పరిశీలించిన ఆర్‌డిఒ

ప్రజాశక్తి-చాగల్లు

ధాన్యం కొనుగోలు కేంద్రం (పిపిసి)ని కొవ్వూరు ఆర్‌డిఒ రాణి సుస్మిత గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చాగల్లు మండలం ఊనగట్ల సొసైటీలో అకస్మిక తనిఖీ చేసి కార్యాలయ రికార్డులను పరిశీలించారు. రానున్న తుపాను కారణంగా రైతులకు ఏ విధమైన ఇబ్బందులూ కలగకుండా ధానం సకాలంలో రైస్ మిల్లులకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి, తహశీల్దారును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.మేరికమ్మ వ్యవసాయ శాఖ అధికారి వేణుగోపాలకృష్ణ, పౌరసరఫరాల డిటి కె.సునీత, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ షేక్ కమల్ సొసైటీ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డిఒ రాణి సుస్మిత

అక్రమ రవాణాపై చర్యలు శూన్యం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కాకినాడ పోర్టు ద్వారా అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని సరఫరా చేస్తున్న రవాణాదారులపై చర్యలు తీసుకోవడంలో కూటమి ప్రభుత్వం విఫలం అవుతుందని పౌర సంక్షేమ సంగం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఓ ప్రకటనను విడుదల చేశారు. విదేశాలకు పిడిఎస్ బియ్యం యథేచ్ఛగా ఎగుమతులు జరుగుతున్నట్లు కూటమి ప్రభుత్వం గుర్తించినా అందుకు కారకులపై చర్యలు తీసుకోవడం లేదని విమర్శంచారు. తనిఖీలు చేస్తున్నట్లు ప్రకటనలకే అధికారుల తీరు కన్పిస్తుందన్నారు. పోర్టు మాదకద్రవ్యాలకు, పిడిఎస్ బియ్యం అక్రమ ఎగుమతులకు కేంద్రంగా మారిందని ఆరోపించారు. పోర్టు ప్రతిష్టకు కలిగిన భంగపాటును సరిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

రెసిడెన్షియల్ శిక్షణను వెంటనే రద్దు చేయాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

రాష్ట్రంలో ఉపాధ్యాయుల మృతులకు కారణమవుతున్న రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాన్ని వెంటనే రద్దు చేసి నాన్ రెసిడెన్షియల్‌గా మార్చాలని ఎపి ఉపాధ్యాయుల సమాఖ్య (ఫ్యాప్టో) జిల్లా చైర్మన్ పి.జయకర్ డిమాండ్ చేశారు. ఫ్యాప్టో ఆధ్వర్యంలో గురువారం రాజమహేంద్రవరంలోని డిఇఒ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జయకర్ మాట్లాడుతూ శిక్షణలో ఉపాధ్యాయులు మరణాలకు అధికారుల బాధ్యత వహించాలన్నారు. మరణించిన ఉపాధ్యాయులకు వెంటనే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ రావు మాట్లాడుతూ వెంటనే శిక్షణ కార్యక్రమాన్ని నాన్ రెసిడెన్షియల్‌గా మార్చాలన్నారు. ఎపిటిఎఫ్ 257 సంఘం జిల్లా అధ్యక్షులు డి.దుర్గారావు మాట్లాడుతూ మధ్యంతర శిక్షణ, యాప్‌లు ఉపాధ్యాయులను ఒత్తిడి గురి చేస్తూ బోధనకు విఘాతం కలిగిస్తున్నాయన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.షరీఫ్ మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు ఉన్న ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమంలో కాస్తంత వెసులుబాటు కల్పించాలని కోరారు. అనంతరం డిఇఒ వాసుదేవరావుకు వినతిపత్రం అందించారు. అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తానని, అవకాశం లేని ఉపాధ్యాయులు అనుమతి లేఖ రాసి నాన్ రెసిడెన్షియల్‌గా శిక్షణలో పాల్గొవచ్చని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు కె.రమేష్‌బాబు, ఎస్.రవిబాబు, చిలుకూరి శ్రీనివాసరావు జిల్లాలో వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

రెసిడెన్షియల్ శిక్షణను వెంటనే రద్దు చేయాలని ఉపాధ్యాయుల ధర్నా

బాల్యవివాహాల నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి - గొల్లప్రోలు, సామర్లకోట

ప్రజలు బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలని పలువురు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాల్యవివాహాల నిరోధక చట్టం, కిశోర వికాసం విషయాలపై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ కెవివి.సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ పి.రవికుమార్, సిడిపిఒ సిహెచ్.దుర్గాదేవి, వైద్యులు డాక్టర్ రామ్‌కుమార్, ఎస్ఐ పి.రామకృష్ణ మాట్లాడారు. తల్లిదండ్రులు లేని లేని బాలలను గుర్తించాలన్నారు. వారిని సంరక్షించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లోని బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం సన్యాసిరావు, శ్రీనివాస్ కిషోర్ బాల్యవివాహాలు, బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం కోసం వివరించారు. సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

ముమ్మరంగా టిడిపి సభ్యత్వాల నమోదు

ప్రజాశక్తి- కాజులూరు, గొల్లప్రోలు,

మండలంలోని శీల, ఆర్యవటం గ్రామాల్లో టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియ గురువారం ముమ్మరంగా సాగిందని శీల గ్రామ సర్పంచ్ కోమలి వెంకటరమణ తెలిపారు. ఆయా గ్రామాల్లో సభ్యత్వ నమోదులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం తీసుకోవడం ద్వారా రూ.5 లక్షల బీమా సౌకర్యం పొందవచ్చునని అన్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజలు పెద్దఎత్తున టిడిపి సభ్యత్వాన్ని తీసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ పరిశీలకులు వాసంశెట్టి బాల, కోట తాతబ్బాయి చందాల బాబి, ఆదిమూలం సాయి మణికంఠ, దడాల సాయిరాం, గుండెబోగులు మణికంఠ తదితరులు పాల్గొన్నారు. గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్య క్షుడు గుండ్ర సుబ్బారావు మాట్లాడుతూ రూ.100లతో టిడిపి సభ్యత్వం తీసుకుంటే రూ.5 లక్షల ప్రమాద బీమా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ శీరం మాణిక్యం, నాయకులు దొమ్మేటి మనోహర్, బాసా సత్యనారాయణ, దువ్వ తాతాజీ పాల్గొన్నారు.

దేశ రక్షణలో సాయుధ దళాలు కీలకం

ప్రజాశక్తి - కాకినాడ

దేశ రక్షణలో సాయుధ దళాలు కీలక పాత్ర పోషిసు_్తన్నాయని కలెక్టర్ షాన్‌మోహన్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో సాయుధ దళాల పతాక దినోత్సవ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ సాయుధ దళాల పతాక దినోత్సవం ప్రతి ఏడాది డిసెంబరు 7న నిర్వహి స్తున్నట్లు చెప్పారు. సాయుధ దళాలు దేశ రక్షణ కొరకు అహర్నిశలు కృషి చేస్తాయని, అనునిత్యం మన భద్రతను, దేశ క్షేమానికి సంబంధించి నిరంతరం పోరాటం చేస్తుంటారని అన్నారు. మాజీ సైనికులు, యుద్ధ వితంతువులు సంక్షేమం కోసం ఫ్లాగ్ డే సందర్భంగా అందించే విరాళాలు ఒక మంచి కార్యక్రమం కోసం సద్వినియోగం చేసుకోవడం జరుగుతుం దన్నారు. విరాళాలు అందచేసే వ్యక్తులు సంస్థలు, జిల్లా సైనిక్ సంక్షేమ కార్యాలయం పేరు మీద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జడ్‌పి శాఖ, కాకినాడ బ్రాంచ్‌లోని ఖాతా సంఖ్య 62064060623 ఐఎఫ్‌ఎస్‌సి కోడ్ ఎస్‌బిఐఎన్0020974 నేరుగా జమ చేయవచ్చునని ఆయన తెలిపారు. ఈ విరాళాలు అందచేసే వారికి ఆదాయం పన్ను నుంచి మినహాయింపులు వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు.

ఎరువుల దుకాణాల్లో అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

స్థానిక నగర పంచాయతీ పరిధిలో ఎరువుల దుకాణాలపై వ్యవసాయ శాఖ టెక్నికల్ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించారు. స్రవంతి ఆగ్రోస్ పురుగుమందుల దుకాణంలో ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను తనిఖీ చేసి పలు అవకతవకలు ఉన్నట్టుగా గుర్తించారు. స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్‌ల్లో వ్యత్యాసం ఉన్నట్టు నిర్ధారించారు. దీనిపై సంబంధిత దుకాణం దారు యొక్క లైసెన్సును తాత్కాలికంగా రద్దు చేసినట్లు పిఠాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు పి.స్వాతి తెలిపారు. రైతులు పురుగుమందులు కొనేటప్పుడు కాలం చెల్లిన మందులు తీసుకోరాదని, రైతులు కొన్న ప్రతి మందుకి బిల్లు తీసుకోవాలని, ఎరువుల దుకాణా దార్లు అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ అధికారులు గాయత్రి దేవి, విజయలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి కెవివి.సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థులకు రగ్గుల పంపిణీ

ప్రజాశక్తి వార్తకు మాజీ ఎంపీ స్పందన

ప్రజాశక్తి - పిఠాపురం

స్థానిక బిసి కళాశాల హాస్టల్ విద్యార్థులకు మాజీ ఎంపీ జివి.హర్షకుమార్ రగ్గులు పంపిణీ చేశారు. మంగళవారం ప్రజాశక్తిలో 'వణుకుతున్న సంక్షేమం' పేరుతో వచ్చిన కథనంపై ఆయన స్పందించారు. నేషనల్ ఒప్రెస్సెడ్ క్లాసెస్ (ఎన్ఒసి) ట్రస్ట్ ద్వారా వసతి గృహం విద్యార్థులకు రగ్గులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తనకు ప్రతిరోజు ప్రజాశక్తి పేపర్ చదివే అలవాటు ఉందన్నారు. ప్రజా సమస్యలు, ఇబ్బందుల మీద ప్రచురించే పేపర్లు తక్కువైపోతున్నాయన్నారు. అనేకమంది సంక్షేమ హాస్టల్‌లో చదివి ఎన్నో ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నార న్నారు. ఈ ఏడాది చలిగాలులు ఎక్కువ ఉన్నాయని, రెండు రోజుల క్రితం ప్రజాశక్తిలో సంక్షేమ హాస్టల్ లో వణుకుతున్న విద్యార్థులు వార్తను చూసి తాను చల్లించిపోయానన్నారు. తన ట్రస్ట్ ద్వార రూ లక్ష రూపాయల విలువ చేసే రగ్గులు కొని జిల్లాలో ఉన్న వివిధ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు అందించాలని అనుకున్నానని అన్నారు. అందులో భాగంగానే స్థానిక బిసి కళాశాల బాలుర వసతి గృహంలో విద్యార్థులకు రగ్గులు అందజేశామన్నారు. ఉద్యోగ సంఘాలు ప్రతిదీ ప్రభుత్వానిదే బాధ్యత అనుకోకుండా సంక్షేమ హాస్టల్‌లో చదువుతున్న పిల్లలు మన పిల్లల్లాగే భావించి వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. పవన్ కళ్యాణ్ స్థానిక శాసనసభ్యులుగా ఉన్నారు కాబట్టి తాను ఇక్కడికి రాలేదని పేపర్లో వచ్చిన వార్తను చూసి మాత్రమే తాను ఇక్కడకు వచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో హర్షకుమార్ తయుడు శ్రీరాజ్, ఎపి మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుబ్బల రాజు, బిఎస్‌పి పిఠాపురం ఇన్‌ఛార్జ్ ఖండవల్లి లోవరాజు, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు వై.సుబ్రమణ్యం, దారా వెంకట రావు, ముంజవరపు కృపానందం, మల్లం అంబేద్కర్ యూత్ సభ్యులు, హాస్టల్ వార్డెన్ కల్పన, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు సిద్ధు, ప్రకాష్, ఈశ్వర్, రాజేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు రగ్గులు అందజేస్తున్న మాజీ ఎంపీ హర్షకుమార్

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 08.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎపిఇపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.నారాయణ అప్పారావు తెలిపారు. 11 కెవి బంధపురం, 11 కెవి ఇండస్ట్రియల్ ఫీడర్‌లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-చాగల్లు

అంగనవాడీ కేంద్రాల రాష్ట్రస్థాయి కో ఆర్డినేటర్ కె.నాగేశ్వరరావు గురువారం చిక్కాల, చిక్కాలపాలెం, బ్రాహ్మణగూడెంలో నిర్మించిన టాయిలెట్లను పరిశీలించారు. సంబంధిత సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో వాటి నిర్మాణం విషయంలో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి సిడిపిఒ డి.మమ్మీ, చాగట్లు సెక్టార్ సూపర్వైజర్ పివి.పద్మావతి, వాడపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

డిఆర్‌ఒను కలిసిన సత్యనారాయణ దంపతులు

ప్రభుత్వ స్థలం కేటాయించాలని వినతి

ప్రజాశక్తి -దేవరపల్లి

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కైలాస రథాలు, బాడీ ఫ్రీజర్లు పెట్టుకునేందుకు స్థలం కేటాయించాలని డిఆర్‌ఒ టి.సీతారామమూర్తిని కోరినట్టు సంస్థ కన్వీనర్ బలుసు సత్యనారాయణ విజయలక్ష్మి దంపతులు, సభ్యులు తెలిపారు. గురువారం డిఆర్‌ఒను కలిసి సత్కరించి మానవత డైరీ అందించారు. గోపాలపురం, నల్లజర్లలో స్థలం కేటాయించాలని కలెక్టర్‌ను కోరిన విషయాన్ని ప్రస్తావించారు. దీనిపై డిఆర్‌ఒ స్పందిస్తూ కలెక్టర్ దృష్టికి తీసుకెళతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవతా సభ్యులు కె.పానయ్య చౌదరి, విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

I, JAGADEESWARA RAO KADARI , S/o . VENKATRAO , age 39 yrs R/o D.No. 6-121 , karakuduru (v) , Pedapudi (M) , Kakinada Dist , A.P . I submit that I did Secondary School Education (10th class) in that certificate my father name was wrongly mentioned as VENAKTARAO in the place of VENKATRAO. I do here by declare and confirm that originally my father name is KADARI VENKATRAO as per my father Aadhar card Aadhar no (2199 1084 5099) so the concerned authorities consider my Affidavit and allowed my father name as KADARI VENKATRAO. As per Affidavit dated 19.11.24

CHANGE OF NAME AND DATE OF BIRTH

I, NO.2620253A RANK LNK NAME BOKAM SRINIVASA RAO, Village - Yellamilli Post - Nayakampalli, State - Andhra Pradesh District. Kakinada Pin - 533 437, Declare that my mother have change her name from BOKAM CHELLAYAMA To BOKAM CHELLAYAMMA and her date of birth 04.03.1964 To 01.01. 1971 Due to wrong name and date of birth recorded in my army service record.

In the Court of the Principal Senior Civil Judge at Rajamahendravaram
Creditor I.P. No. 40/2024

Between:
Medapathi Veera Venkata Satyanarayana Reddy ...Petitioner
AND
Potula Veera Venkata Srinivas Kumar and Others ...Respondents

To:
Respondents:
1) Potula Veera Venkata Srinivas, S/o. P.Jaganadha Rao, Hindu, aged 54 years, Occ: Teacher, D.No. 24-11-6/2, Weavers Colony, Racharla vari Veedhi, Rajamahendravaram, E.G.Dist.,
2) Potula Ravi Sai Akhil, S/o. Potula Veera Venkata Srinivas Kumar, Hindu, aged 25 years, Occ: Private Employee, D.No. 24-11-6/2, Weavers Colony, Racharlavari Veedhi, Rajamahendravaram, E.G.Dist.,
3) Potula Sai Dheeraj @ Dheeraj, S/o. Potula Veera Venkata Srinivas Kumar, Hindu, aged 24 years, Private Employee, D.No. 24-11-6/2, Weavers Colony, Racharlavari Veedhi, Rajamahendravaram, E.G.Dist.,
4) Thamma Veera Venkata Lokesh, S/o. T.Veera Venkateswara Rao, aged 28 years, Occ: Business, R/o. D.No. 58-24-12, Sanjeeva Nagar, Rajamahendravaram, E.G.Dist.,

పై నెంబరు I.P. పిటిషన్‌లో 1వ రెస్పాండెంటును ఇన్‌సాల్వెంటుగా డిక్లేరు చేసి 1 to 3 రెస్పాండెంట్స్ 4వ రెస్పాండెంటు పేరున ది. 25-7-2024వ తేదీన రాజమహేంద్రవరం సబ్ రిజిస్ట్రారులో రిజిష్ట్రీ కాబడిన దస్తావేజు నెం. 19950/2024 ను రద్దుచేయమని కోరుతూ మరియు ఇతర పరిహారము నిమిత్తం పై కోర్టు వారి ఎదుట పై నెంబరు I.P. పిటిషన్‌ను పిటిషనరు దాఖలు చేసియున్నారు. పై నెంబరు I.P. ది. 13-12-2024 సం॥రం తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని యెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

SCHEDULE

East Godavari District, Rajamahendravaram Sub Registrar Office, Rajamahendravaram, Rajamahendravaram Urban Mandal, Rajamahendravaram Municipal Corporation Area, Revenue Ward No. 12, Weavers Colony, Survey No. 95/1, L.P. No. 22/48, on the name of "Duvvuri Chenetha Parisramika Nagar" layout, Plot No. 269, Extent of 133.33 square yards, House No. 24-11-6/2, bearing Assessment No. 10640191371, G+1 RCC building is situated within the following boundaries.

EAST: 40.0 feet Yarra Bhasavaraju's Plot No. 270 property. WEST: 40.0 feet Plot No. 268 site. NORTH: 30.0 feet Plot No. 249 site. SOUTH: 30.0 feet plan road.
Property situated within the above boundaries with all kinds of easementary rights etc.,

మేడపాటి రామారెడ్డి, అడ్వకేట్
డోర్ నెం. 23-7-7/1, దుగ్గిరాలవారి వీధి
కాకినాడ, సెల్: 90594 29999

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 1861/2023
A.S.S.R. No. 9328/2023

Between:
1. Gudala Dyva Krupa Vathasalyam
2. Nelapudi Sundararao ...Petitioners/ Appellants
AND
Kummaripurugu Manasa and Others ...Respondents

1st Respondent:
Kummaripurugu Manasa, D/o. Venkata Ramanarao, W/o. Jagan Venkatesh, Hindu, aged ..... years, House wife, R/o. Flat No. C/304, Dream House Apartments, C.D.C. Land mark behind RTO Office, Chikhali Pradhikarr, Purna Nagar, Puna City, Maharastra State, Presently residing at C/o. Kummaripurugu Venkata Ramanrao, Door No. 32-1/39, K.V.R.Swami Road, Rajahmundry.

పై నెంబరు పిటిషన్‌లో 1వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 20-12-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి 26-11-2024
కె.హనుమంతరావు అడ్వకేట్, రాజమండ్రి

In the Court of the IV Addl. District Judge, Kakinada
E.P. 6/2023 in O.S. 121/2016

Between:
Tetali Veera Raghava Reddy ...Decree Holder/ Plaintiff
AND
1) Doddigarla Vijaya Kumar (died) & Others
...Judgement Debtors/ Defendants
2) Doddigarla Sarojini Hema Latha

JDr's 3 to 5:
3) Doddigarla Santhi Seela, W/o. (late) Vijay Kumar, aged 48 years, D.No. 10-1-23, Cheedilapora, Ramaraopeta, Kakinada.
4) Doddigarla Christina Saroj, D/o. (late) Vijay Kumar, aged 22 years, D.No. 10-1-23, Cheedilapora, Ramaraopeta, Kakinada.
5) Doddigarla Veronika, D/o. (late) Vijay Kumar, aged 20 years, D.No. 10-1-23, Cheedilapora, Ramaraopeta, Kakinada.

పై నెంబరు అమలు గ్రంథంలో JDrs 3 టు 5 అయిన మీకు శ్రీ కోర్టు వారు కోర్టు ద్వారా, పోస్టల్ ద్వారా Or 21, Rule 66 నోటీసులు అమలు నిమిత్తం పంపించినప్పటికి మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున పై నెంబరు గల అమలు గ్రంథము ది. 02-12-2024వ తేదీన వాయిదా అయి వున్నది. కావున ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని కోర్టులో హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల పై నెంబరు గల అమలు గ్రంథము మీకు పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయనైనది.
డా॥ మేడపాటి ధర్మారెడ్డి, Ph.D in Law
అడ్వకేట్, డో.నెం. 64-2-2
ధనలక్ష్మి నిలయం,
వాటర్ ట్యాంక్ మెయిన్ గేటు ఎదురుగా
ప్రతాప్ నగర్, కాకినాడ
సెల్: 8099505050